క్లుప్తంగా

చిన్నారికి ఆర్థికసాయం



సాయం అందిస్తున్న ఆర్యవైశ్యులు

కడెం: మండలంలోని మొర్రిగూడెంకు చెందిన ముత్యాల శ్రీనివాస్ కూతురు(10 నెలలు) న్యూమోనియతో బాధపడుతోంది. ఆ చిన్నారి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్యవైశ్య సంఘ నాయకులు శుక్రవారం బాధిత కుటుంబానికి రూ.11,500 సాయం అందించారు. కొల్లూరి చంద్రహాస్, పాలకుర్తి కృష్ణ, గంపప్రసాద్, ఎల్లంకి భూపాల్, నరేందుల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

రెండు వాహనాలు సీజ్

ఖానాపూర్: సరైన పత్రాలు లేకుండా రోడ్డుపై నడుపుతున్న ట్రాక్టర్‌తో పాటు గూడ్స్ వాహనాన్ని సీజ్ చేశామని ఏఎంవీఐ ముర్తుజా అలీ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. పత్రాల్లేని రెండు వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

యువకుల శ్రమదానం

నిర్మల్: నర్సాపూర్(జి) మండలంలోని అర్లి(కె) గ్రామం నుంచి లోకేశ్వరం వెళ్లే బీటీ రోడ్డుపై ఇటీవలి వర్షాలకు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. అర్లి(కే) గ్రామ యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మొరంతో గుంలు పూడ్చివేశారు. యువకులను స్థానికులు అభినందించారు.

నూతన కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గం

లక్ష్మణచాంద: మండలంలోని భారతీయ కిసాన్ సంఘ్ చామన్‌పెల్లి గ్రామ కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. లక్ష్మణచాంద, సోన్ మండలాల కార్యనిర్వాహక అధ్యక్షులు సంత సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడిగా పుణ్యమూర్తి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా సంత మధుకర్‌రెడ్డి, కార్యదర్శిగా బడుగరి మహేశ్, సహ కారదర్శిగా సిరిపురం రాజేందర్ సభ్యులుగా 18 మందిని ఎన్నుకున్నారు.

మటన్ దుకాణం సీజ్

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని భాగ్యనగర్‌లో పాత చేపల మార్కెట్ పక్కనున్న గణేశ్ మటన్ దుకాణాన్ని శుక్రవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. నాసిరకం మాంసం విక్రయిస్తూ పరిశుభ్రత పాటించనందుకు దుకాణం సీజ్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దేవిదాస్, ప్రవీణ్‌కుమార్, జవాన్ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవో

ఖానాపూర్: ఖానాపూర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన రత్నాకర్‌రావు శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఎమ్మెల్యే ఎంపీడీవోను ఆదేశించారు. ఆయన వెంట కార్యదర్శులు ఉన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

ఖానాపూర్: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ బీర్నంది బూత్ అధ్యక్షుడు బుచ్చిమల్లు యాదవ్ కోరారు. శుక్రవారం గ్రామంలోని 185వ బూత్‌లో జరిగిన మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభాకర్, రాకేశ్, ఉపేందర్, దినేశ్, ఆకాశ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

భైంసారూరల్/లోకేశ్వరం: భైంసా మండలం దేగాం గ్రామంలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి శుక్రవారం పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. లోకేశ్వరం మండలం రాయపూర్‌కాండ్లీ గ్రామానికి చెందిన అల్లంకొండ వంశీకి రూ.19,500, గొడిసెరకు చెందిన సునీతకు రూ.42,500 విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఆ చెక్కులను బాధిత కుటుంబీకులకు అందించారు. కార్యక్రమంలో నాయకులు గంగయ్య, దత్తురాం తదితరులు ఉన్నారు.

దుష్పరిణామాలపై అవగాహన

కడెం: మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరం ఉండాలని కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు, స్టూడెంట్ కౌన్సిలర్ ప్రసాద్ కుమార్ అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శుక్రవారం కళాశాలలో డ్రగ్స్ దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి శనివారం విద్యార్థులకు హార్ట్ ఫుల్ మెడిటేషన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సరిత, అధ్యాపకులు సుధాకర్‌రెడ్డి, శరణ్య, నరేశ్, రాజేందర్, వెంకటరమణ తదితరులున్నారు.

ఘనంగా పొలాల అమావాస్య



బాసర మండలం కిర్గుల్(బి) గ్రామంలో అలంకరించిన ఎడ్లతో రైతు



లక్ష్మణచాంద: పొట్టపెల్లిలో ఎడ్లను పూజిస్తున్న దంపతులు



దిలావర్‌పూర్‌లో హనుమాన్ ఆలయం వద్ద..



భైంసారూరల్: మహాగాంలో శోభాయాత్రగా ఎడ్లను ఆలయానికి తీసుకెళ్తున్న రైతులు

ఎడ్లతో తమ అనుబంధాన్ని చాటుకునే రైతులు శుక్రవారం జిల్లావ్యాప్తంగా పొలాల అమావాస్య పండుగ నిర్వహించారు. తెల్లవారుజామునే ఇళ్లలో మట్టితో తయారు చేసిన ఎడ్ల ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పశువులను అలంకరించి దప్పుచప్పుళ్ల నడుమ ఆలయాల వద్దకు తోలుకెళ్లారు. అక్కడా చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం రైతులు ఇంటి వద్ద ఎడ్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



కుంటాలలో బసవన్నలకు పూజ చేస్తున్న రైతు కుటుంబసభ్యులు



కుభీర్‌లో ఎడ్లను ఆలయం వద్దకు తీసుకెళ్తున్న గ్రామస్తులు



లోకేశ్వరం: రాజురాలో ఎడ్లతో ఓ రైతు



సోన్ : న్యూవెల్మల్ హనుమాన్ ఆలయం వద్ద..



ముధోల్‌లో బసవన్నలను ఆలయానికి తోలుకెళ్తున్న రైతులు



తానూరు: భోసి గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ఎడ్లతో రైతులు

పరిశుభ్రత అందరి బాధ్యత

కుంటాల: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని డీపీవో శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని అందకూర్ గ్రామంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో అల్లాడి వనజ, ఎంపీవో రహీంఖాన్, ఏపీవో నవీన్, ఏపీఎం లక్ష్మణ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం డ్రైడే కార్యక్రమం చేపట్టారు. వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఇంటింటా తిరుగుతూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. నిల్వ నీటిని పారబోయించి పలు సూచనలు చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖానాపూర్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో సంధ్యారాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట కార్మికులు ఉన్నారు.

కోతుల బెడద నివారించాలి

ఖానాపూర్: కోతుల బెడదతో విసిగిపోయిన మండలంలోని గోసంపల్లి గ్రామస్తులు శుక్రవారం వీడీసీ ఆధ్వర్యంలో వాటిని అటవీ ప్రాంతానికి తరిమికొట్టారు. అధికారులు దృష్టి సారించి గ్రామంలోని జనావాసాలతోపాటు పంటలకు కోతుల బెడద లేకుండా నివారించాలని కోరారు.

వైద్యశిబిరం

భైంసారూరల్: వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి తాసిఫ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వాలేగాం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 69 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనుల జాతరతో అభివృద్ధి

ముధోల్: ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనుల జాతరతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని సాయిమాధవ్‌నగర్ కాలనీలో ఉపాధి నిధులు రూ.20లక్షలతో పూర్తిచేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం ఉపాధి కూలీలను, రైతులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ జాదవ్ చందు, డీఈ కమలాకర్, తహసీల్దార్ శ్రీలత, ప్రత్యేక అధికారి సుదర్శన్, ఏపీవో శిరీష, ఈవో అన్వర్ అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి, సుదర్శన్, బీడీసీ అధ్యక్షులు విఠల్, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న రైతులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్, లోకేశ్వరం గ్రామాల్లో పనుల జాతరను ఎంపీడీవో సోలమాన్ రాజ్ ప్రారంభించారు. ఏపీవో అనిల్, ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, రాంచందర్‌రావు, జయసాగర్ రావు, పోతన్న, నర్సారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

తానూరు: మండలంలోని బామ్నితండా, భోసి గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో నసీరొద్దీన్, ఏపీవో శివలింగయ్య, టీఏలు గంగాధర్, రమణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరు, అందకూర్, పెంచికల్‌పాడ్, వెంకూర్ తదితర గ్రామాల్లో అభివృద్ధి పనులను డీపీవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఎంపీడీవో వనజ, ఎంపీవో రహీంఖాన్, ఏపీవో గట్టుపల్లి నవీన్, ఏపీఎం లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని పేండ్‌పల్లిలో పశువుల పాక నిర్మాణ పనులను ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ ప్రారంభించారు. ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఈజీఎస్ ఏపీఓ లక్ష్మారెడ్డి ఉన్నారు.



ముధోల్‌లో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, పక్కన అధికారులు, నేతలు

సోన్: గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో గోవింద్ ప్రారంభించారు. కద్తాల్‌లో శుక్ల మానసకు మంజూరైన పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు. కద్తాల్ నర్సరీలో వందరోజులు పని చేసిన ఉపాధి కూలీ బర్మా లక్ష్మిని శాలువాతో సన్మానించారు. ఎంపీడీవో సురేశ్, ఏపీవో మంజులారెడ్డి, కార్యదర్శి రాణి, టీఏ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని గ్రామాల్లో పశువుల పాకలు, ఇతర అభివృద్ధి పనులను డీఆర్‌డీవో విజయలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి జీవరత్నం ప్రారంభించారు. ఎంపీడీవో రత్నాకర్‌రావు, ఏపీడీ ప్రసాద్, ఏపీవో రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

నిర్మల్: నర్సాపూర్ (జి) మండలకేంద్రంలోని పంచాయతీ ఆవరణలో పనుల జాతర గ్రామసభ నిర్వహించారు. ఉపాధి కూలీలకు పని కల్పించడం దీని ముఖ్యోద్దేశం. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసుకున్న మహిళా కూలీని సన్మానించారు. కార్యదర్శి రాథోడ్ కైలాస్, ఎఫ్ఏ విఠల్, ఉపాధి కూలీలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



సోన్ : కద్తాల్‌లో పశువుల పాకకు భూమిపూజ చేస్తున్న జెడ్పీ సీఈవో గోవింద్



లక్ష్మణచాంద: పొట్టపెల్లిలో నిర్మించిన పశువుల షెడ్డు వద్ద ఎంపీడీవో రాధ, సిబ్బంది

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో పశువుల పాకను ఎంపీడీవో రాధ ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్మికులను సన్మానించారు. ఎంపీఓ అమీర్‌ఖాన్, ఏపీవో ప్రమీల తదితరులు ఉన్నారు.

బాసర: మండలకేంద్రంలో పనుల జాతర కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మమ్మాయి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో ఘనంగా ఉర్సు

భైంసాటౌన్: పట్టణంలో పలువురు ముస్లింలు శుక్రవారం ఉర్సు(సందల్) ఉత్సవాలు ఘనంగా జరుపుకొన్నారు. కుంచావలికి చెందిన హజ్రత్ షేక్ ఖుదా షావాలి 608వ ఉర్సు సందర్భంగా ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉర్సు నిర్వాహకులు ముహమ్మద్ ఆరిఫుద్దీన్ ఖాద్రీ, ముహమ్మద్ సలాహుద్దీన్, ముహమ్మద్ మజారుద్దీన్ ఖాద్రీ, ముహమ్మద్ నిజాముద్దీన్ ఖాద్రీల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న ఇళ్ల నుంచి ఉర్సు ఊరేగింపు ప్రారంభించారు. అనంతరం కుంచావలి గుట్టపై దర్గాకు చేరుకుని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ముస్లింలు పాల్గొన్నారు.

సరస్వతీదేవి ఆలయంలో పూజలు

బాసర: శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అంతకు ముందు వైదిక బృందం అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు చేసి పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకొన్నారు.



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నిర్మల్ వైద్యుడికి ఆర్మీ మేజర్ కృతజ్ఞతలు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ దేవేందర్‌రెడ్డి చికిత్సను గుర్తించి ఆర్మీ మేజర్ సోనారామ్ కృతజ్ఞతలతో రాసిన లేఖను పంపగా ఆయనకు స్థానిక పోలీసులు అందించారు. వివరాల్లోకి వెళితే .. జులై 7న మేజర్ సోనారామ్ బదిలీపై హైదరాబాద్ నుంచి జబల్‌పూర్ కుటుంబంతో కలిసి నిర్మల్ మీదుగా వెళ్తుండగా.. స్థానిక కొండాపూర్ బ్రిడ్జి వద్ద రోడ్డుప్రమాదం జరిగింది. గాయపడిన మేజర్ కుటుంబాన్ని స్థానికులు నిర్మల్‌లోని దేవేందర్‌రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ దేవేందర్‌రెడ్డి 24 గంటలు హాస్పిటల్లోనే ఉండి మేజర్ కుటుంబానికి ఉత్తమ సేవలు అందించారు. అనంతరం వారిని ఆర్మీ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం కోలుకున్న మేజర్.. దేవేందర్‌రెడ్డి సేవలను గుర్తుంచుకొని కృతజ్ఞతలతో లేఖ రాసి నిర్మల్ పోలీసులకు పంపి డాక్టర్‌కు అందించాలని కోరారు. దీంతో ఈ లేఖను జిల్లాకేంద్రంలోని సబ్ డివిజనల్ కార్యాలయంలో ఏఎస్పీ రాజేశ్‌మీనా శుక్రవారం డాక్టర్ దేవేందర్‌రెడ్డికి అందజేశారు. ఇందులో పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్, రూరల్ ఎస్సై లింబాద్రి ఉన్నారు.



మేజర్ పంపిన లేఖను అందుకుంటున్న దేవేందర్

1న మహాధర్నాకు తరలిరావాలి

నిర్మల్‌రూరల్: నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలనే డిమాండ్‌తో పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న తలపెట్టిన చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తోట నరేంద్రబాబు అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని సంఘ భవనంలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టే ధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. యూనియన్ రాష్ట్ర, జిల్లా, మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

24న తరలిరావాలి

భైంసాటౌన్: సీపీఎస్ రద్దు, ఓపీఎస్ సాధనే లక్ష్యంగా ఈనెల 24న హైదరాబాద్‌లో ఇందిరాపార్కులో చేపట్టే దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్‌తో సంబంధం లేకుండా గెజిటెడ్ హెచ్‌ఎం, ఎస్ఏలకు పదోన్నతులు కల్పించిన ఘనత హర్షవర్ధన్ రెడ్డికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.



నిర్మల్‌రూరల్: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

నిర్మల్‌రూరల్: గణేశుడి నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాలులో నిర్మల్‌రూరల్ మండలంలోని రత్నాపూర్, రత్నాపూర్‌కాండ్లీ, అక్కపూర్, ముఠాపూర్, భాగ్యనగర్, న్యూపోచంపాడు, కొండాపూర్ గ్రామాల్లో గణేశుడి మండపాల నిర్వాహకులు, యూత్ సభ్యులతో గణేశుడి ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద లైటింగ్, అగ్నిమాపక పరికరాలు, కంచెలు ఏర్పాటు చేయాలని సూచించారు. రూరల్ సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్సై లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. నిర్మల్‌రూరల్ సీఐ కృష్ణ పలు సూచనలు చేశారు. అనంతరం చిన్నూరు, పెద్దూరు వీడీసీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు సీఐ, ఎస్సై శ్రీకాంత్‌ను సత్కరించారు.

తానూరు: మండలకేంద్రంలోని కల్యాణమండపంలో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ముధోల్ సీఐ మల్లేశ్ మాట్లాడారు. తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎస్సై షేక్ జుబేర్, ఆయా గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్‌లో మాట్లాడుతున్న ఏఎస్పీ రాజేశ్‌మీనా

లోకేశ్వరం: మండలకేంద్రంలోని వేంకటేశ్వర కల్యాణ మండలంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఎస్సై అశోక్ మాట్లాడారు. తహసీల్దార్ సర్ఫరాజ్ నవాబ్, నారాయణ్‌రెడ్డి, భుజంగ్‌రావు, జయసాగర్, దత్తురాం పటేల్, సుధాకర్‌రెడ్డి, మెండె శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: దస్తురాబాద్‌లో మండలంలోని పలు గ్రామాల శాంతి కమిటీ సభ్యులు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఖానాపూర్ సీఐ అజయ్, తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీవో సునీత, ఎస్సై సాయికుమార్, విద్యుత్ సబ్ ఇంజినీర్ శ్రావణ్, నాయకులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

పోషకుల సమావేశం

కుంటాల: విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవాలలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు సూచించారు. మండలంలోని దౌనెల్లి, కుంటాల గ్రామాల విద్యార్థులు తరచూ పాఠశాలకు గైర్హాజరవుతుండడంతో శుక్రవారం పోషకులతో మాట్లాడారు. ఆయన వెంట సిబ్బంది గుద్దేటి గంగయ్య, తదితరులు ఉన్నారు.

కద్తాల్ పాఠశాలలో బాలసభ

సోన్: మండలంలోని కద్తాల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలసభ నిర్వహించారు. బాలసభలో విద్యార్థుల నాటికలు, నృత్యాలు, పాటలు, ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ పరమేశ్వర్ బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం రాజులదేవి రమేశ్‌బాబు, మంగమ్మ, రాధ, మౌనిక, రాణి తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ముధోల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ నాయకులు శశికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ముధోల్‌లో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని పాఠశాలలు, కళాశాలలను సందర్శించి నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

తపాలా కార్యాలయాల్లో సౌకర్యాలేవి!

- ఇబ్బంది పడుతున్న వినియోగదారులు

మామడ: ఒకప్పుడు పేరుపొందిన తపాలా సేవలు స్మార్ట్‌ఫోన్లు వచ్చాక కునారిల్లుతున్నాయి. మామడ మండలంలోని ఉప తపాలా కార్యాలయాల్లో సౌకర్యాలు కరువయ్యాయి. మండలకేంద్రంతోపాటు పొన్కల్, కొరిటికల్, కమల్‌కోట్, పరిమండల్, తాండ్ర, దిమ్మదుర్తి గ్రామాల్లో సబ్ బ్రాంచ్ కార్యాలయాలు అద్దె భవనాల్లో అసౌకర్యాల నడుమ కొనసాగుతున్నాయి. మండలంలో ఏడు పోస్టాఫీస్ ఉండగా ఒక్కో బ్రాంచ్ పరిధిలో 500 నుంచి వెయ్యి మంది వరకు వినియోగదారులు ఉన్నారు.

సొంత భవనాలు కేటాయించాలి..

పొన్కల్‌లో పాత పంచాయతీ భవనంలో కొనసాగుతున్న తపాలా కార్యాలయంలోకి వర్షాలకు వరద చేరుతోంది. మిగతా గ్రామాల్లో అద్దె భవనాల్లో ఉన్నా.. అరకొర వసతులే ఉన్నాయి. తపాలా కార్యాలయాలకు సొంత భవనాలు కేటాయించాలని వినియోగదారులు కోరుతున్నారు. కనీసం బల్లాలు, తాగునీరు వంటి సౌకర్యాలు లేవని వాపోతున్నారు.



పొన్కల్‌లో అద్దె భవనంలో తపాలా కార్యాలయం

అందించే సేవలు..

ఉపాధి కూలీలకు డబ్బుల చెల్లింపులు, ప్రభుత్వ పెన్షన్లను ఎక్కువ మంది వృద్ధులు, దివ్యాంగులు తపాలా కార్యాలయంలోనే తీసుకుంటున్నారు. తక్కువ ప్రీమియంతో బీమా సౌకర్యం, పొదుపు పథకాలు అందిస్తుండటంతో గ్రామీణ ప్రజలు తపాలా సేవలకు మొగ్గు చూపుతున్నారు.

నిల్వనీటిని బయటకు పంపించాలి

కడెం: భారీ వర్షాల నేపథ్యంలో ఆయిల్‌పాం తోటల్లో నిలిచిన నీటిని కాలువలు చేసి బయటకు పంపించాలని ఉద్యాన అధికారి ఎం.స్పందన పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కల్లెడ గ్రామంలో గడుపు సురేశ్ ఆయిల్‌పామ్ తోటను ఆమె పరిశీలించి మాట్లాడారు. కుళ్లిన గెలలను తొలగించి కార్బెండాజిమ్ (బావిష్టిన్ ఫంగీసైడ్) 1 నుంచి 2 గ్రాములను లీటర్ నీటితో కలిపి మొక్క అంత తడిసేలా పిచికారీ చేయాలన్నారు. బిందు, తుంపర సేద్య పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నారని.. కడెం, దస్తురాబాద్ మండల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దస్తురాబాద్: ఆయిల్‌పామ్ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన అధికారి స్పందన సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుంట, దస్తురాబాద్, పేర్కపల్లె, మున్యాల గ్రామాల్లోని ఆయిల్‌పామ్ తోటలను సందర్శించారు. కార్యక్రమంలో క్లస్టర్ సిబ్బంది నవీన్, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.